ఖమ్మంను సీతా కోక చిలుకలా అభివృద్ధి చేశా
సైకిల్‌పై తిరిగి సమస్యలు తెలుసుకున్న..
ఆత్మీయ సమ్మేళనాల్లో పువ్వాడ అజయ్‌కుమార్

# బీఆర్ఎస్‌తోనే ప్రగతి పరుగులు


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్


రోడ్ షోలో ఓట్లు అభ్యర్థిస్తున్న పువ్వాడ


ఈత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 27: ఖమ్మం నగరం 12వ డివిజన్ రాఘవయ్య నగర్, ఆదిత్య డ్రీమ్స్ నందు బీఆర్ఎస్ బీసీ సెల్ నాయకుడు సుంకర నర్సింహా రావు అధ్వర్యంలో సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుందని, 2014కి ముందు ఖమ్మం ఎలా ఉంది.. నేడు ఖమ్మం ఎలా ఉంది. ఎంత మార్పు వచ్చిందో మీరే చెప్పాలన్నారు. నేను పొద్దున్నే లేస్తే ఇక్కడే ఉంటా.. గల్లీ గల్లీలో తిరుగుత.. మంత్రి అయి ఉండి సైకిల్‌పై కలెక్టర్, అధికారులతో వాడవాడలా పువ్వాడ కార్యక్రమం ద్వారా తిరిగి సమస్యలు తెలుసుకుని పరిష్కరించానని గుర్తు చేశారు. ఇంత కమిట్మెంట్ సత్తుపల్లి నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి ఉంటదా.. విజ్ఞులైన వారు ఆలోచించాలని కోరారు. ఒకనాడు గొంగళి పురుగులా ఉన్న ఖమ్మం ఈ రోజు సీతాకోక చిలుకలా మార్చానని గుర్తు చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు, చేరుకుమల్లి వేంకటేశ్వరరావు, తాళ్లూరి జీవన్ కుమార్, గోడవర్తి శ్రీనివాస్, ఇందిర, బుద్దా సతీశ్, భూమా సూర్యనారాయణ, కృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

**ఈత మిత్రుల అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

గురుదక్షిణ ఫౌండేషన్ ప్రాంతం వద్ద బీఆర్ఎస్ నాయకులు కొదాటి గిరి అధ్వర్యంలో మున్నేరు ఈత మిత్రులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈత మిత్రులు నాకు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నార. మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజల కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు రూ.690 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతో పాటు స్విమ్మర్స్‌కు ఆటంకం లేకుండా మెట్లు ఏర్పాటు చేసి, యువతులు, మహిళలకు ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే విధంగా గదులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈత మిత్రులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ స్విమ్మర్స్ అజయ్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొండపాటి శ్రీనివాస్, సీనియర్ స్విమ్మర్స్ బోజెడ్ల ప్రభాకర్, సిరిపురపు బుజ్జి, దర్గయ్య, షేక్ జానీ, చింతనిప్పు రవి, కొల్లు మాధవరావు, నేలపట్ల భవానీ ప్రసాద్, గంధం బాబు, సునీల్, తోట వెంకటేశ్వరరావు, అమర్, రాయల సీతయ్య, సుబ్రహ్మణ్యం శర్మ, తూము శ్రీను, గాదె లక్ష్మీనారాయణ, సయ్యద్ జానీమియా, సయ్యద్ షఫీ, దారపునేని రామారావు, యోగా మాస్టర్ రమేష్ పాల్గొన్నారు.

**అల్లీపురాన్ని ఎంతో అభివృద్ధి చేశా**

ఖమ్మం నగరంలోని 15వ డివిజన్‌లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ సోమవారం ఉదయాన్నే రోడ్ షో నిర్వహించారు. ప్రజలను పలకరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అల్లీపురం గ్రామాన్ని డెవలప్ చేసి కాలనీలో ప్రతి చోటా రోడ్లు వేయించానని, మీ కాలనీలో ప్రతి ఇంటికి పైపులు వేసి నల్లా పెట్టించిన అని అన్నారు. అల్లీపురం గ్రామానికి సబ్‌స్టేషన్, వైకుంఠధామాల ఏర్పాటు చేశానని, మీ భూములకు పట్టాలిచ్చానని, మాన్యం భూముల పట్టాల సమస్య తొలగించానని గుర్తు చేశారు. మీ కార్పొరేటర్ వల్ల ఏ పని కాదు.. మీ అజయన్న మంత్రిగా ఉన్నాడు కాబట్టి పనులు అయినయ్.. ఇక్కడ కార్పొరేటర్ నా సోదరుడులా భావించి అన్ని పనులు చేసి పెట్టా.. ఎన్నికల్లో నాకు హ్యాండ్ ఇచ్చి ఇంకో హ్యాండు పట్టుకున్నాడని, ఇది న్యాయమా.. చెప్పండి అంటూ పువ్వాడ అన్నారు. కారు గుర్తుకు ఓటు వేయండి.. మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చాడు. మీకు అందుబాటులో ఉండి.. మీ సమస్యలను పరిష్కరించిన అజయన్న గొప్పనా.. ప్యాకేజీలకు అమ్ముడుపోయి వేరే పార్టీలోకి వెళ్లి నాకు అన్యాయం చేసిన వాళ్లు మనకు అక్కర్లేదు అన్నారు. మీరంతా నన్ను మరోసారి గెలిపిస్తే.. ఈ ఐదు సంవత్సరాల చేసిన అభివృద్ధి కంటే.. అంతకు మించి మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు బీరెడ్డి నాగచంద్రా రెడ్డి, రాజేష్, మంగారావు, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, ఉపేందర్, అచ్యుతరావు, లింగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకనే
కాంగ్రెస్ కుట్రలు
ప్రభుత్వ పథకాలను
ప్రచార అస్త్రాలుగా మార్చుకోండి
పువ్వాడ ఉదయ్ నగర్ ఎన్నికల
ప్రచారంలో ఖమ్మం అభ్యర్థి
పువ్వాడ అజయ్‌కుమార్

# విజన్ ఉన్న మహానేత సీఎం కేసీఆర్


పువ్వాడ నగర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

రఘునాథపాలెం, నవంబర్ 27: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలోని పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఆయన ప్రచారాన్ని సాగించారు. ప్రచారానికి విచ్చేసిన అజయ్‌కుమార్‌కు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఓ పక్క కార్యకర్తలు ద్విచక్ర వాహనాల ర్యాలీగా ముందుకు కదులుతుంటే ప్రచారం రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే శక్తిలేక కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నాయని దుయ్యబట్టారు. దేశంలో విజన్ ఉన్న మహానేత సీఎం కేసీఆర్ మాత్రమేనని, ఆయన నాయకత్వాన్ని బలపర్చుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. 465 అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో పని చేయడం ఉత్సాహంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను పథకాలుగా ప్రవేశపెట్టి ప్రజల్లోకి తీసుకొచ్చారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే స్థానికుడినైన నాకే ఓటెయ్యాలని మంత్రి పువ్వాడ కోరారు. ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించి మరోమారు నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యాన్ని ప్రసాదించాలని అజయ్‌కుమార్ గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాళోతు ప్రియాంక, మండల అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, సర్పంచ్ కాంపాటి లలిత, నాయకులు మందడపు నర్సింహారావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మందడపు సుధాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ, సయ్యద్ షఫీ, సాధిక్ పాషా పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటి ప్రచారం


ఇంటింటి ప్రచారం చేస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, నవంబర్ 26: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలోని 56 డివిజన్‌లో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి ఆధ్వర్యంలో మంత్రి సతీమణి వసంతలక్ష్మి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నగరంలో దాదాపు 3వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయుకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్‌చార్జి కొల్లు పద్మ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష

ఖమ్మం, నవంబర్ 27: హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్‌కు సంబంధించి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలన్నారు.ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలన్నారు. మంగళవారం సాయంత్రం 5.00 గంటలకు ప్రచారం నిలుపుదల చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డీసీవో విజయకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మీనన్, మదన్ గోపాల్, సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616